క్లుప్తంగా

కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా శివకోటేశ్వరరావు



అమరావతి: మండల కార్పెంటర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగాయి. మండల సీఐటీయూ నాయకులు బి.సూరిబాబు, షేక్ రఫీ ఆధ్వర్యంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గౌరవాధ్యక్షుడిగా షేక్ ఆదాం సాహెబ్, అధ్యక్షుడిగా చెన్నమల్లు శివకోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కంభంపాటి కరుణాకర్, షేక్ నాగుల్ మీరా, కార్యదర్శిగా షేక్ ఖాన్ సాహెబ్, సంయుక్త కార్యదర్శులుగా అనిల్, జె.హరికృష్ణ, కోశాధికారిగా జి.రాములును ఎన్నుకొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులను సభ్యులు అభినందించారు.

శ్రీవృక్షాంజనేయస్వామి 30వ వార్షికోత్సవం





నకరికల్లు : స్థానిక ఎన్నెస్పీకాలనీలో వేంచేసి ఉన్న శ్రీవృక్షాంజనేయస్వామి వారి 30వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారు చెట్టులో వెలిశారని భక్తుల విశ్వాసంతో వృక్షాంజనేయస్వామిగా ఏటా వేడుకలు జరుపుకుంటారు. అర్చకులు తుంగతుర్తి విశ్వనాథశాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. తమలార్చనలు చేశారు. విశేషపూజలు చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన హనుమాన్‌చాలీసా పారాయణంలో మహిళాభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతన సంవత్సరం కూడా కావడంతో భక్తులు కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.


పేదలకు నిత్యావసరాలు పంపిణీ



సత్తెనపల్లి: పొట్టి శ్రీరాములు సేవాసమితి ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అనుబంధ సంస్థ కాశీ అన్నపూర్ణేశ్వరి పథకం కింద నెల వారి కార్యక్రమంలో భాగంగా 112వ నెల కార్యక్రమంలో ఆదివారం 39 కుటుంబాలకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త లక్ష్మయ్య, ఆవోపా పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్లా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భవిరిశెట్టి వెంకట సుబ్రహ్మణ్యం, దేసు శ్రీనివాసరావు, త్రిపుర మల్లు శ్రీనివాసరావు, తవ్వా రామారావు, కె. గరటయ్య ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు





సత్తెనపల్లి: ధనుర్మాసంను పురస్కరించుకుని పట్టణంలోని వడ్డవల్లి శ్రీ రామాలయం, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, రైల్వే స్టేషన్‌రోడ్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వడ్డవల్లిలో శ్రీవారిని కూర్మావతారం(తాబేలు)అలంకరణ చేపట్టి పూజలె చేశారు. రైల్వే స్టేషన్‌రోడ్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని నవనీతం(వెన్నతో) వివిధ రకాల డ్రైఫ్రూట్స్‌తో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆయా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కొత్త ఆశలు, సరికొత్త ఆశయాలకు ఊపిరి పోద్దాం

- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మంత్రి అంబటి రాంబాబును గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మంత్రి అంబటికి నోట్‌బుక్స్ అందిస్తున్న మెడికల్ అసోసియేషన్ నాయకుడు మల్లిఖార్జునరావు

సత్తెనపల్లి: కొత్త ఆశలు .. కొత్త ఆలోచనలు .. సరికొత్త ఆశయాలకు ఊపిరి పోద్దామని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం 2023 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేశారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. గత ఏడాది ఎదురైన వైఫల్యాలను పక్కకు నెట్టి కొత్త ఆలోచనలతో కొంగత్తగా సాగేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రస్తుతం ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థాయికి పెరిగేందుకు ప్రతి ఒక్కరూ ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. లక్ష్యసాధనలో అవరోధాలను అధిగమించాలని, పాత జ్ఞాపకాలతో నూత నోత్తేజం నింపుకుని కొత్త ఏడాదిలో విజయాలు సాధించాలన్నారు. నూతన సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా, సీఎం జగన్ మోహన్ రెడ్డి పేదల పాలిట పెద్దన్నగా నిలుస్తున్నారన్నారు. 2023లో చేపట్టే అన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొందరు పూల బొకేలు, పూలమాలలతో సత్కరించగా మరికొందరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ, విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు తదితర వాటిని పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చర్లంచర్ల లక్ష్మీ తులసి, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, ఏఎమ్‌సీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కరరెడ్డి, అచ్యుతశివప్రసాద్, మర్రి సుబ్బారెడ్డి, బగ్గి నరసింహరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, కోడిరెక్కదేవదాస్, జూపల్లి పాల్, వెలుగూరి శరత్, తాళ్ళూరి మోహన్‌బాబు, ఉల్లంగుల ప్రసాద్‌బాబు, కౌన్సిలర్లు, నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

మంత్రి అంబటికి శుభాకాంక్షల వెల్లువ

సత్తెనపల్లి : మంత్రి అంబటి రాంబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు పూలదండలు, బొకేలకు బదులు నోటు పుస్తకాలు, పరీక్ష ప్యాడులు, పెన్నులు, దుప్పట్లు, మొక్కలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆయన పిలుపు అందుకున్న నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, అధికారులు ఆదివారం కార్యాలయానికి వస్తూ నోటు పుస్తకాలు, ప్యాడ్లు దుప్పట్లు, పెన్నులతో వెల్లువలా తరలివచ్చి మంత్రికి అందించారు. వీటన్నింటిని సమయానుకూలంగా నియోజకవర్గంలోని అనాథ, వృద్ధాశ్రమాలు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్నారు. మంత్రి అంబటికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, నకరికల్లు, రాజుపాలెం మండల కన్వీనర్లు భవనం రాఘవరెడ్డి, ఏపూరి శ్రీనివాసరావు, ఎంజీఆర్ లింగారెడ్డి, సదనం హరి, కూకుట్ల ఏసు, పెద్దింటి నాగేశ్వరరావు, మెడికల్ అసోసియేషన్ నాయకుడు రావిక్రింది మల్లిఖార్జునరావు, రాష్ట్ర, జిల్లా స్థాయి శాఖల అధికారులు, నియోజవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

అపోహలొద్దు అర్హులందరికీ పింఛన్లు

పింఛన్‌దారులకు నగదు అందజేసిన ఎమ్మెల్యే శంకరరావు



లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి: అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.2,750లకు పింఛన్ నగదు పెంచి, అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డిదేనని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీరామకృష్ణా హిందూ హై స్కూల్‌లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మంగిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తోందని, దీనిపై లబ్ధిదారులు ఎటువంటి అపోహలు చెందొద్దని తెలిపారు. హామీ మేరకు.. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రూ.2,750లకు పింఛన్ నగదు పెంచి ఇచ్చారని తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో టీడీపీ హయాంలో 29,910 మందికి వెయ్యి రూపాయల చొప్పున పింఛన్లు ఇస్తే.. నేడు 1335 పింఛన్లు పెంచి 38,344 మందికి రూ.10.58కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కులం, మతం, పార్టీలు చూడ కుండా పింఛన్లు అందజేస్తున్నామని, అర్హత ఉండి పింఛను రావడం లేదని టీడీపీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న జగనన్నను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక క్రోసూరు రోడ్డు పల్లవవీధిలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపాజ్వాలా లక్ష్మీ నరసింహరావు జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కోట హరిబాబు, జడ్పీటీసీ ఈడ్పుగంటి కరుణ కుమారి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ హష్మీ పార్టీ నాయకులు నంబూరు బాబురావు, మంగిశెట్టి కోటేశ్వరరావు, నిమ్మా విజయసాగరబాబు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఆలా లక్ష్మీనారాయణ, భవిరిశెట్టి హనుమంతరావు, కొండవీటి కోటేశ్వరరావు, ధరణి కోట, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పింఛన్ దారులకు ప్రభుత్వం భరోసా

నకరికల్లు: మండలంలోని 9,358 మంది పింఛన్ దారులకు ప్రతినెలా రూ. 2.58 కోట్లు పింఛన్ రూపంలో ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని అన్నిగ్రామాల్లో ఆదివారం పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దఎత్తున మండలంలో ఒకేరోజు 370 మందికి నూతనంగా పింఛన్‌లు మంజూరు కావడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఇప్పటికే 8,988 మందికి ప్రభుత్వ పింఛన్ వస్తుందన్నారు. కొత్త పెన్షన్ దారుల ఈ-కేవైసి పూర్తయిందన్నారు. కొత్తగా మంజూరైన 370 పెన్షన్‌లతో పెన్షన్ లబ్ధిదారుల సంఖ్య 9,358కి చేరిందన్నారు. ఇంత పెద్దఎత్తున ఏ ప్రభుత్వంలోను పింఛన్‌ల పంపిణీ జరగలేదన్నారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

పండగలా పింఛన్ల పంపిణీ



చేజర్ల గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న అధికారులు, వైఎస్సార్ సీపీ నేతలు



దమ్మాలపాడులో పింఛన్ అందిస్తున్న ఎంపీపీ మారూరి పద్మ, జడ్పీటీసీ శిరిగిరిచంద్రకళ

ముప్పాళ్ళ: అర్హతే ప్రామాణికంగా పింఛన్ సాయం ప్రభుత్వం మంజూరు చేస్తోందని ఎంపీపీ మారూరిపద్మ చెప్పారు. మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో ఆదివారం జెడ్పీటీసీ శిరిగిరిచంద్రకళతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేర ఈ నెల నుంచి పింఛను సొమ్మును రూ.250 పెంచుతూ రూ. 2,750 అందించడం జరుగుతుందన్నారు. అర్హులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పింఛన్ పొందేందుకు అర్హులైతే గ్రామసచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లోను నూతన సంవత్సర వేడుకలతో పాటుగా, పింఛన్ల పంపిణీతో ఆదివారం పండగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ల సాయాన్ని వలంటీర్లు, సచివాలయసిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందించారు. మండలంలో మొత్తం 60% పింఛన్ల పంపిణీ పూర్తయిందని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 232 పింఛన్లను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డి, కళ్ళంకోటిరెడ్డి, శివరామిరెడ్డి, అర్జునరెడ్డి, గంజిశ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయసిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నిలబెట్టుకున్న సీఎం జగన్

- వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు
- కందుల వారి పాలెంలో 340 మందికి పింఛన్లు పంపిణీ



కందులవారిపాలెంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న పురుషోత్తమరావు, నాయకులు

సత్తెనపల్లి: సాధారణ ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు ప్రతి సంవత్సరం పెంచుకుంటూ పోతూ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు అన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా సత్తెనపల్లి మండలం కందులవారిపాలెం గ్రామంలో ఆదివారం ఇంటింటికి వైఎస్సార్ పెన్షన్ కానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తమరావు మాట్లాడుతూ ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు చంద్రబాబు ప్రభుత్వం పింఛన్ కేవలం రూ. వెయ్యి మాత్రమే ఇస్తూ వచ్చిందన్నారు. ఎన్నికల హామీ అమలులో భాగంగా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.2 వేలు ఇస్తానని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇవ్వడంతో చంద్రబాబు 2019 ఫిబ్రవరి నెల నుంచి మాత్రమే స్వల్పంగా పెంచారన్నారు. ఇచ్చిన మాట మేరకు 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పింఛన్ రూ.2,250కి పెంచి ఇవ్వడం ప్రారంభించా రన్నారు. 2022 జనవరిలో రూ.2,500 పెంచారని, ప్రస్తుతం 2023 జనవరిలో రూ.2,750 కి పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు కేవలం టీడీపీ కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేశారని, ప్రస్తుతం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో 340 మందికి ఇంటింటికి తిరిగి వైఎస్సార్ పింఛన్ కానుకను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, ధూళిపాళ్ల ది ఆంధ్ర బ్యాంక్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివన్నారాయణ, సర్పంచ్ బూతుకూరి వెంకటరెడ్డి, నాయకులు బూతుకూరి అంజిరెడ్డి, బూతుకూరి బ్రహ్మారెడ్డి, చిలుకా జయపాల్, షేక్ ఎలవర్తి పాటి ఇస్సా, సంకటి శ్యామ్‌సన్, తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వృద్ధులు

అచ్చంపేట: మండలంలోని కోగంటివారిపాలెంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.2,500ల పింఛన్ నగదును రూ.2,750లకు పెంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నగదు తమకు కావాల్సిన మందులకు, జీవనోపాధికి ఉపయోగపడుతుందన్నారు. 1వ తేదీ తెల్లవారు జామునే.. వలంటీర్ తలుపుకొట్టి మరీ పింఛన్ ఇస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో 95 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో లేనివారికి సోమ, మంగళవారాల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అచ్చంపేటలో 2వ సచివాలయం కన్వీనర్ అన్నవరపు శ్రీనివాసరావు పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు


ఉత్తర ద్వార దర్శనకు ఏర్పాట్లు పూర్తి



ప్రత్యేక అలంకరణలో శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రుడు

అచ్చంపేట: ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక శ్రీ సీతారామస్వామి దేవాలయంలో వాసవీ కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తిరునాళ్ల మహోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 126 ఏళ్లుగా అచ్చంపేటలో ముక్కోటి ఏకాదశి తిరునాళ్లు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తెల్లవారు జామున సీతాసమేతుడైన శ్రీరామచంద్రునికి అర్చనలు, మూలమూర్తికి స్నపన ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు సాక్షాత్కారంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం, శ్రీ లక్ష్మీ తిరుపతాంబ భజన సమాజం..వేర్వేరుగా భజన కార్యక్రమాలు నిర్వహించనున్నాయి. మహిళా విభాగం ద్వారా తిరుప్పావై విష్ణు సహస్రనామార్చనలు జరుగుతాయి. మధ్యాహ్నం 1 గంటకు సీతాసమేతుడైన శ్రీరామచంద్రుల వారు దేవాలయాలనికి సమీపంలో ప్రత్యేకంగా నిర్మించిన కొఠారు(పెద్దపందిరి)లో ప్రవేశిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి పరిటాల రాజశేఖర్ బృందం సన్నాయి మేళాలతో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 9గంటలకు పాత పోస్టాఫీసు సెంటర్‌లో శ్రీ వేంకటేశ్వర నాట్యమండలి సత్య హరిశ్చంద్ర పౌరాణిక పద్యనాటకం ప్రదర్శించబడుతుంది. ఈ సందర్భంగా సీతారామస్వామి దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇతర గ్రామాల నుంచి వచ్చే భక్తుల భోజన సౌకర్యం కోసం దేవాలయ పరిసరాలలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు.

దేవునిపై విశ్వాసమే మానవునికి రక్ష



మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న విచారణ గురువులు

అమరావతి: తాత్కాలికమైన సుఖాలను వదలి.. దేవునిపై విశ్వాసం కలిగి ఉంటే..అదే మనలను రక్షిస్తుందని ఆర్‌సీఎం చర్చి ఫాదర్ రెవరెండ్ బొత్సా సురేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో మేరీ మాత చర్చి వ్యవస్థాకోత్సవాలను ఆదివారం ఫాదర్ తుమ్మా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే ఫాదర్ సురేష్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా పలు చర్చిల నుంచి వచ్చిన విచారణ గురువులతో దివ్య బలి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. అందరూ దైవంపై విశ్వాసంతో తోటి మానవుల పట్ల కరుణతో జీవించాలన్నారు. ఏసు ప్రభు భూ లోకంలో నిర్వహించిన మంచి కార్యాలకు కృతజ్ఞతగా ఈ పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేరిమాత మార్గాన్ని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దైవ ప్రార్థన మానవునిలోని చెడును పారద్రోలి.. దేవుని ఆశీర్వాదం పొందేలా చేస్తుందని తెలిపారు. ఫాదర్ కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం భక్తులతో నిర్వహించిన ఒత్తుల సమర్పణ, దివ్య రథంపై ఏసు ప్రభువు, మేరీమాత విగ్రహాలను ఉంచి, పుర వీధులలో బాజా భజంత్రీలతో, బాణ సంచాలతో తేరు ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్, సంఘ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

క్రోసూరు: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలిగాలని ఆలయాల్లో ప్రార్థనలు చేశారు. గుంటూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యాలయంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ పి.కోటయ్య, జడ్పీటీసీ షేక్ జమీలా, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, డాక్టర్ షరీఫ్, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, రోశయ్య, క్రోసూరు గ్రామ ఉపసర్పంచ్ షేక్ మస్తాన్, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గార్లపాటి దాసు తదితరులున్నారు.

3న ఎమ్మెల్యే పింఛన్ల పంపిణీ

ఈ నెల 3వ తేదీన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతన పింఛన్ దారులకు పింఛన్లు పంపిణీ చేస్తారని ఇన్‌చార్జి ఎంపీడీవో పి.శివరామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వైఎస్సార్ పెన్షన్ కానుక ఆదివారం 70 శాతం వలంటీర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.

అమరేశ్వరస్వామి దేవస్థానం క్యాలెండర్ అవిష్కరణ

పుణ్య క్షేత్రమైన అమరావతి అమరేశ్వరస్వామిదేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరేశ్వరాలయం అర్చకులు ఎమ్మెల్యే శంకరరావు దంపతులకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో సునిల్ కుమార్ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్

గురజాల : వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టినట్లు నగర పంచాయతీ కమిషనర్ ఎ మోహన్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని వార్డుల్లో మరమ్మతులకు గురైన బోర్లును గుర్తించి వాటిని మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వేసవి కాలంలో నగర పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి ఆధ్వర్యంలో 20కి పైగా బోర్లును మరమ్మతులు చేసినట్లు తెలిపారు. నీటి ఎద్దడి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

సాగర్ మాత ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు



విజయపురిసౌత్: స్థానిక సాగర్‌మాత ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్‌బాలసాగర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి సందేశమిస్తూ మోసకరం, దుష్టవాంఛలతో కూడిన పాత జీవితాన్ని వదిలి వేయాలన్నారు. సత్యమైన నీతిని, పరిశుద్ధతను కలిగి దేవుని పోలికగా సృజింపబడిన కొత్త స్వభావమును కలిగి ఉండాలన్నారు. ముందుగా ఆలయంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యబలిపూజా కార్యక్రమంలో ఫాదర్ జోసఫ్ తంబి, సిస్టర్స్ అఖిల, అన్నమేరి, అన్నామరియ, చార్లెస్, ఆలయ కమిటీ సభ్యులు దుగ్గెంపూడి ఇన్నారెడ్డి, మాలపాటి మరియదాసు, మాదాసు జోషి, కొండవాటి శౌరిరాజు, బొంతిన శౌరిబాబు, వలంటీర్లు కట్టారాజు, బేతంపూడి చందు, గుర్రం నాగరాజు, విజయ్, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గామాలపాడు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మూడేన్నరేళ్లపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో 95 శాతం నెరవేర్చారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు, ప్రజల అవసరాలకనుగుణంగా ఇచ్చిన హామీలు కూడా ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు ప్రధాన లక్ష్యంగా భావించి రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతోందన్నారు. ప్రజారంజక పాలన పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. పార్టీ, నామినేటెడ్, చట్ట సభల్లో బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతోందన్నారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.